అభివృద్ధిపై దృష్టి సారించాలి

సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజులా రాజనర్సు

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజులా రాజనర్సు

సిద్దిపేట, డిసెంబర్ 9 : హైదరాబాద్‌లో శాంతియుతంగా ధర్నాచేస్తున్నటువంటి ఆశకార్యకర్తలపై పోలీసులు ప్రవర్తించిన తీరు రాష్ట్ర మహిళలందరినీ బాధకు గురి చేసిందని సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజులా రాజనర్సు అన్నారు. సోమవారం సాయంత్రం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిద్దిపేట రూరల్ ఎంపీపీ శ్రీదేవీ చందర్ రావు, పట్టణ కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. గడచిన 10 ఏండ్లలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ఎప్పుడు శాంతి భద్రతలకు విఘాతం కలగలేదని, మహిళకు సముచిత స్థానం కల్పించారన్నారు. ఆడబిడ్డలు అని చూడకుండా ఆశకార్యకర్తలపై దాడి చేసిన పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్లు వంగ రేణుక ,కొండం కవిత, వరాల కవిత, దాసరి భాగ్యలక్ష్మి, బింగి బాల్ లక్ష్మీ, అడ్డగట్ల కావేరి రేణుక, బండారం శ్రీలత, తస్లిమ్ బేగం, గోపాలపురం దీప్తి, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను అడ్డుకోవడం అప్రజాస్వామికం

చిన్నకోడూర్, డిసెంబర్ 9 : అసెంబ్లీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం అప్రజాస్వామికమని మాజీ సర్పంచుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కాముని శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ కనకరాజు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ సర్కిల్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రోజు సర్పంచ్‌ల పెండింగ్‌బిల్లులు ఇస్తామని మాట ఇచ్చి మాట తప్పారని అన్నారు. తెచ్చిన అప్పులకు మిత్తి కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొంది. పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేసి ఆదుకోవాలన్నారు. కాముని ఉమేష్ చంద్ర, ఇట్టమేన శ్రీనివాస్, కొండం రవీందర్ రెడ్డి, పడిగె లింగం, మన్నె ఆనంద్, సుంచు రమేశ్, కామ శ్రీనివాస్, సబ్బెన కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంలో పాల్గొని ఉంటే చరిత్ర తెలిసేది

ఎర్రవల్లి లో విలేకర్లతో మాట్లాడుతున్న ఉద్యమకారుడు బాల్‌రాజ్

మర్కూక్,డిసెంబర్ 9 : తెలంగాణ తల్లి ఆకృతిని మార్చడంపై తెలంగాణ ఉద్యమకారుడు జగదేవ్‌పూర్ మాజీ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ కమ్మరి బాల్‌రాజ్ రేవంత్‌రెడ్డి సర్కార్ మీద మండి పడ్డాడు. సోమవారం ఎర్రవల్లిలో విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం తెలంగాణ తల్లి రూపమని ఆయన అన్నారు. తెలంగాణ చరిత్ర సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రస్తుత తెలంగాణ తల్లి ఆకృతిని నిర్మించారని ఆవేదన చెందారు.1969 తెలంగాణ అమరవీరుల స్థూపం సృష్టికర్త ఎక్క యాదగిరిరావు ప్రముఖ రచయిత విశ్లేషకులు రవీందర్, ప్రముఖ చిత్రకారుడు లక్ష్మణ్, తెలంగాణ తల్లికి రూపమిచ్చారన్నారు.

పార్లమెంటుకి ఒక నీతి, శాసనసభకి ఒక నీతా

బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

సిద్దిపేట, డిసెంబర్ 9 : పార్లమెంట్‌లో ప్రతిపక్ష హోదాలో అదానీ మోదీ ఏక్ హై అంటూ టీ షర్ట్ ధరించి వెళ్లిన రాహుల్ గాంధీకి ఒక న్యాయం.. అదానీ, రేవంత్ కలిసి చేస్తున్న తెలంగాణ దోపిడీని ఎండగడుతూ అదానీ రేవంత్ ఏక్ హై అనే టీ షర్ట్‌లను ధరించి అసెంబ్లీకి హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఒక న్యాయమా అని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి ప్రశ్నించారు. సోమవారం సిద్దిపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్దిపేట పట్టణ, రూరల్, చిన్నకోడూరు మండలాల అధ్యక్షులు మహిపాల్ గౌడ్, బండి శ్రీకాంత్ , గుజ్జ రాజులతో కలిసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అరాచక పాలన.. ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ పోలీస్ పాలన కొనసాగిస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ నిత్యం తన చేతిలో పట్టుకున్న రాజ్యాంగానికి రేవంత్‌రెడ్డి తుట్లు పొడుస్తున్నారన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు శ్రవణ్ గౌడ్, వల్లేపు సంపత్, గొల్లపల్లి రాజశేఖర్, కుంచం రమేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

టెన్నిస్, వాలీబాల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హైదర్‌పటేల్

గజ్వేల్, డిసెంబర్ 9 : తెలంగాణ రాష్ట్ర టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీని జనగామ జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గజ్వేల్ పట్టణానికి చెందిన హైదర్‌పటేల్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హైదర్‌పటేల్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అన్ని జిల్లాలో షో మ్యాచ్‌లు నిర్వహిస్తామని, ఈ క్రీడకు ప్రాచుర్యం తీసుకొస్తామన్నారు.

అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

కొమురవెల్లి ధమరుకం నిర్మాణం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

చేర్యాల, డిసెంబర్ 9 : పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తుల వసతుల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. రూ.63 లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న ధమరుకం నిర్మా ణ పనులను సోమవారం సీపీఎం నాయకులు పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. పనులు వెంటనే పూర్తి చేయించేందుకు అధికారులు శ్రద్ధ వహించాలని డిమాండ్ చేశారు. నాయకులు బద్దిపడగ కృష్ణారెడ్డి, తేలు ఇస్తారి, నీల భిక్షపతి, రాంరెడ్డి, సున్న యాదగిరి, సార్ల యాదయ్య, తాడూరి నరేశ్, ఆరుట్ల రవీందర్, రాజు, దయానంద్, భరత్‌కుమార్, తది తరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణలో సహకరించాలి

తడి పాడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్, డిసెంబర్ 9 : మున్సిపాలిటీలో చేపడుతున్న ఇంటింటికీ చెత్త సేకరణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. సోమవారం ఆయా వార్డులో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచాలని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, చెత్తను ఖాళీ ప్రదేశాల్లో వేయకుండా చెత్తబండికి ఇవ్వాలన్నారు. వైస్ చైర్మన్ జకీయొద్దీన్, కమిషనర్ నర్సయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పాన్‌డబ్బాలు, కిరాణాషాపుల్లో తనిఖీ

కొమురవెల్లిలో పాన్‌షాప్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

కొమురవెల్లి, డిసెంబర్ 9 : జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం కొమురవెల్లి ఎస్సై రాజు ఆధ్వర్యంలో పాన్‌డబ్బాలు, కిరాణాషాప్‌లతో పాటు దాసరం గుట్ట ప్రాంతంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నివారణకు అనుమానస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై రాజు మా ట్లాడుతూ గంజాయి మత్తు పదార్థాల బారిన పడకుండా చూడాలన్నారు. గంజా యి, మత్తు పదార్థాలు అమ్మినా, వాడినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

రాయపోల్ తహసీల్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

రాయపోల్, డిసెంబర్ 9 : సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అబ్దల్ హమీద్ అన్నారు. సోమవారం రాయపోల్ తహసీల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఎన్నికల ఓటర్ల జాబితాతో పాటు ఫామ్ 6,7,8ను పరిశీలించారు. ధరణి పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మోడల్ భవనం, సోలర్ ప్లాంట్ అంగాన్‌వాడీ భవన స్థల సేకరణ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ కచ్చితంగా సమయపాలన పాటించాలని ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తే సహించేది లేదన్నారు. గ్రామాల్లోని వివిధ దఖాస్తులను పరిశీలించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.అనంతరం దౌల్తాబాద్ తహసీల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. రాయపోల్ తహసీల్దార్ దివ్య, ఆర్ఐ బానుప్రకాశ్,దౌల్తాబాద్ ఉప తహసీల్దార్ జహీరోద్దీన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నకోడూరులో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలి

చిన్నకోడూరు, డిసెంబర్ 9 : కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్‌లో భాగంగా సిద్దిపేట నుంచి కొత్తపల్లికి వెళ్లే రైల్వే మార్గంలో ఉన్న చిన్నకోడూర్ మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని సోమవారం బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి, వద్ది రాజు రవిచంద్ర, దామోదర్ రావు కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కోరారు. కొత్త పల్లి మనోహరబాద్ రైల్వే లైన్‌లో భాగంగా ఇప్పటి వరకు సిద్దిపేట వరకు రైలు సేవలు నడుస్తున్నాయి. సిద్దిపేట నుంచి కొత్త పల్లి వైపు ముమ్మరంగా పనులు సాగుతున్నాయి.. ఈ నేపథ్యంలో చిన్నకోడూరు వద్ద రైల్వేస్టేషన్ ఏర్పాటు చేయాలనీ మాజీ మంత్రి హరీశ్ రావు సిద్దిపేట ప్రాంత ప్రజలు కలిసి కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులను హరీశ్‌రావు కోరారు. ఎంపీలు సురేష్ రెడ్డి, వద్ది రాజు రవిచంద్ర, దామోదర్ రావు ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూర్ ప్రాంతంలో గొప్ప పర్యాటక ప్రాంతమైన రంగనాయక సాగర్, ఇతర అభివృద్ధి ప్రాంతాలు ఎన్నో ఉన్నాయని, ప్రజల ప్రయాణ దృష్ట్యా, కరీంనగర్, హైదరాబాద్ వ్యాపార నిమిత్తం ప్రజలకి ఎంతో అవసరం ఉంటుందన్నారు. కావున చిన్నకోడూర్ వద్ద రైల్వేస్టేషన్‌ను ఏర్పా టు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

అక్కన్నపేట, డిసెంబర్ 9 : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పెర్క పరశురాములు మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘం ఎంఎస్పీ మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణకు ఏండ్లుగా పోరాటాలు జరిగాయన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆగస్టు 1న వర్గీకరణ పట్ల తీర్పును వెలువరిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరణ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జేరిపోతుల లక్ష్మణ్, మాట్ల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీల ఎన్నిక

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడిగా ముత్యాల స్యామ్‌కిరణ్, అధికార ప్రతినిధిగా జాల సురేశ్, ప్రధాన కార్యదర్శి లింగాల సురేశ్, ఉపాధ్యక్షుడిగా వడ్లూరి రాజు, సహాయకార్యదర్శి గంగారపు రాజేందర్‌ను ఎన్నుకున్నారు. ఎంఎస్పీ మండల కమిటీ అధ్యక్షుడిగా జన్నె రవీందర్, అధికార ప్రతినిధిగా గంగారపు కొమురయ్య, ఉపాధ్యక్షుడిగా దబ్బెట రామచంద్రం, జాల రవీందర్, సహాయ కార్యదర్శి బత్తుల దిలీప్ ఎన్నిక య్యారు.

108లో ఉద్యోగ అవకాశాలు

గజ్వేల్, డిసెంబర్ 9 : జిల్లాలోని 108 అంబులెన్స్‌లో అత్యవసర మెడికల్ టెక్నీషియన్(ఈఎంటీ), పైలట్(డ్రైవర్)ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఈఎంఆర్ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పైలెట్ ఉద్యోగానికి పదో తరగతి ఉత్తీర్ణత, ఈఎంటీకి బీఎస్సీలో నర్సింగ్, లైఫ్‌సైన్స్, జీఎన్ఎం, ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ, బీఫార్మసీ, విద్యార్హతలు కలిగి 20 నుంచి 35 ఏండ్ల వయస్సు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సిద్దిపేట పట్టణంలోని బురుజు దగ్గర పాత ఎంసీహెచ్ దవాఖానలో ఈనెల 11న బుధవారం నిర్వహించే ఇంటర్వ్యూకు అర్హులైన వారు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 910 0799162కు సంప్రదించాలన్నారు.

క్రీడాకారులకు అభినందన

సిద్దిపేట, డిసెంబర్ 9 : యోగాసన భారత ఆధ్వర్యంలో జాతీయ సీనియర్ యోగాసనా పోటీల్లో జిల్లా నుంచి పాల్గొనేందుకు వెళ్తున్న క్రీడాకారులను జిల్లా యువజన, క్రీడాల అధికారి జయదేవ్ ఆర్య అభినందించారు. ఈనెల 12 నుంచి 15 వరకు కర్ణాటక లోని తుంకూర్‌లో జరిగే పోటీలకు జిల్లా నుంచి 18 నుంచి 28 ఏండ్ల రిటమిక్ యోగాసనా విభాగంలో ఆకారం మనిషా, లింగంపల్లి సింధూరి, 45 నుంచి 55 ఏండ్ల విభాగంలో పల్లె సురేశ్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా వీరిని అభినందించిన డీవైఎస్‌వో జయదేవ్ ఆర్య మాట్లాడారు. సిద్దిపేట జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని కోరారు. ఈ పోటీలకు టీఎస్ఆర్ టెక్నికల్ అఫీషియల్‌గా ఎంపికైన యోగా శిక్షకులు తోట సతీశ్‌ను అభినందించారు. యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, భారత స్వామి ట్రస్టు ప్రధాన కార్యదర్శి రాములు, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ సౌందర్య, యోగా శిక్షకురాలు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆకునూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చేర్యాల, డిసెంబర్ 9 : మండలంలోని ఆకునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1992-93 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు తోకల వెంకటరాజయ్య, మోహన్‌రెడ్డి, సీతారాములును సన్మానించారు.

చుంచనకోటలో ..

మండలంలోని చుంచనకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. చందు, జగదీశ్, బాల కిషన్, మహిపాల్‌రెడ్డి, ఉజ్వల, నాగలక్ష్మి, రజిత, రమాదేవి పాల్గొన్నారు.

చుంచనకోటలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చట్టాలపై మహిళకు అవగాహన

నూతన చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాజు

కొమురవెల్లి, డిసెంబర్ 9 : మండలంలోని ఐనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం కొమురవెల్లి ఎస్సై రాజు, హుస్నాబాద్ షీటీమ్ ఆధ్వర్యంలో మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గంజాయి, మత్తు పదార్థాలు, ఈవ్‌టీజింగ్‌తో పాటు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల మాటల నమ్మొద్దని, తెలీసీ తెలియని వయస్సులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. అవహేళన చేసినా అసభ్యంగా మాట్లాడినా డయల్ 100 కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, హుస్నాబాద్ షీటీమ్ బృందం సభ్యులు సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో మాజీసర్పంచ్‌లు

బెజ్జంకి, డిసెంబర్ 9 : పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని చలో అసెంబ్లీ కార్యక్రమానికి తరలి వెళ్తున్న బెజ్జంకి మండల మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదుపులోకి తీసుకున్న వారిలో మాజీ సర్పంచులు సంజీవరెడ్డి, సత్యనారయణరెడ్డి, ఐలయ్య, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, మొండ య్య ఉన్నారు.

మద్దూరులో..

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 9 : పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మద్దూరు మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లను ఎస్సై షేక్ మహబూబ్ ముందోస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచీకత్తుపై మాజీ సర్పంచ్‌లను పోలీసులు విడుదల చేశారు. మాజీ సర్పంచ్‌లు వంగ భాస్కర్‌రెడ్డి, ఊట్ల రవీందర్‌రెడ్డి, జీడికంటి సుదర్శన్, సుందర గిరి ప్రవంతి పరశురాములుగౌడ్ ఉన్నారు.

నంగునూరులో..

నంగునూరు, డిసెంబర్ 9 : సర్పంచ్‌లు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లను కార్యక్రమానికి వెళ్లకుండా రాజగోపాల్‌పేట పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ మేరకు జేపీ తండా సర్పంచ్ భిక్షపతి నాయక్, రాజగోపాల్‌పేట సర్పంచ్ ఎల రాజేంద్ర, పాలమాకుల సర్పం చ్ పంగ కుమార్, అక్కెనపల్లి సర్పంచ్ వెంకటేశంను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మెడల్స్ సాధించిన విద్యార్థులతో సీఐ శ్రీనివాస్

హుస్నాబాద్, డిసెంబర్ 9: రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో హుస్నాబాద్‌లోని కేరళ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభను కనబర్చి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో స్థానిక సీఐ శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే అనేది ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని, ఇందులో విద్యార్థులు ప్రతిభను చాటడం అభినందనీయమన్నారు. కాగా పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్, 8 మంది విద్యార్థులు సిల్వర్‌మెడల్స్, ముగ్గురు విద్యార్థులు బ్రాంజ్‌మెడల్స్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ తెలిపారు. కరస్పాండెంట్ అల్లె శైలేందర్, కరాటే మాస్టర్ భూక్య రమేశ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గౌరవెల్లి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలి

హుస్నాబాద్, డిసెంబర్ 9 : హుస్నాబాద్ నుంచి గౌరవెల్లి వెళ్లే రోడ్డు గుంతలు పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభించడం లేదని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక నాయకులతో కలిసి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ నుంచి గౌరవెల్లి, రామవరం మీదుగా జనగామ జిల్లాకు నిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయని, గుంతలు పడిన సింగిల్ రోడ్డు వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే మంత్రి స్పందించి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నాయకులు గోపగోని అరవింద్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

'గద్దర్ ప్రజా మహాసభకు' తరలిరావాలి

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 9 : ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రజా మహాసభను సిద్దిపేట విపంచి కళా నిలయంలో ఈనెల 15న నిర్వహిస్తున్నామని ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన కరపత్రాన్ని సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆవిష్కరించారు. మహాసభకు ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ప్రజా సంఘాలు,దళిత బహుజన సంఘాల నేతలు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఏకసభ్య కమిటీ సిద్దిపేటలో పర్యటించాలి

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 9 : ఎస్సీ వర్గీకరణ అభిప్రాయ సేకరణకు ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ సిద్దిపేట, మెదక్ జిల్లాలో పర్యటించాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నేతలు సత్తయ్య, శ్రీరాములు డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అందరి అభిప్రాయాలను సేకరించేందుకు ఏకసభ్య కమిటీ సిద్దిపేట, మెదక్‌లలో పర్యటించాలని కోరారు. కార్యక్రమంలో నర్సింహులు, నర్సింగరావు, కొదాది శ్రీనివాస్, మోహన్, రంగయ్య పాల్గొన్నారు.

సంచార జాతులకు రిజర్వేషన్లు కల్పించాలి

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 9 : సంచార జాతులకు రాజ్యాంగంలో రిజర్వేషన్లు లేక వెనబడిపోతున్నాయని సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరిశెట్టి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో సంచార జాతులు సంఘం జిల్లా సమావేశం సోమవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంచార కులాల వారికి రాజకీయ అవకాశాలు లేకుండా పోయిందన్నారు. తమను ఏరాజకీయ పార్టీలు పట్టించుకోపడం లేదన్నారు. అన్నిరంగాల్లో తమకు తీరని అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. రాష్ట్రంలో 6 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయని మా సంచార జాతీ బిడ్డకు ఒక సీటు కేటాయించి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగజోగి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షుడు ఆగుళ్ల శంకర్, గౌరవ అధ్యక్షుడు బోయ రాములు, ఆంజనేయులు, రాములు, స్వామి, వీరభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ వేడుకలకు తరలిరావాలి

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 9 :సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదవిన పూర్వవిద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలకు అందరూ తరలిరావాలని స్వర్ణోత్సవ కమిటీ సభ్యుడు హరీశ్‌చంద్ర పిలుపునిచ్చారు.స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1974లో డిగ్రీ పూర్తి చేసి 50 ఏండ్లు కావస్తున్న సందర్భంగా 20న డిగ్రీ కళాశాల అడిటోరియంలో స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించనున్నామని తెలిపారు. వివరాలకు 9618195145 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. కమిటీ సభ్యులు మహిపాల్‌రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కొమురవెల్లి, డిసెంబర్ 9 : మండలంలోని రాంగసార్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన అఖిల పెండ్లికి లయన్స్ క్లబ్ హైదరాబాద్ స్నేహ ఆధ్వర్యంలో రూ.5వేలు అందజేశారు. లయన్స్ క్లబ్ హైదరాబాద్ స్నేహ జాయింట్ సెక్రటరీ మడికొండ శ్రీనివాసరావు, ముసిని శ్రీనివాస్‌గౌడ్, బుస శ్రీనివాస్, వెంకట్, సందీప్, తదితరులు పాల్గొన